

keratam.in www.digital.keratam.in

కెరటం

డిజిటల్ విప్లవం

మంగళవారం, 29 నవంబర్ 2022 పేజీలు : 08

## తెలంగాణ గురుకులల్లో

# కార్పొరేట్ కు దీటైన విద్య

### ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్




**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణలోని గురుకులాల్లో కార్పొరేట్‌కు దీటైన విద్య అందిస్తున్నామని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. విద్యతోనే సమాజ వికాసం కలుగు తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్‌తో కలిసి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రారం భించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ మైదానం నందు సోమవారం భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు జరగనున్న రాష్ట్రస్థాయి ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు, ముందుగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. క్రీడా ప్రారంభోత్సవ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించి, ఉన్నత అధికారులతో కలిసి క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్ ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ పథకాన్ని క్రీడా పథకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులకు వికాసం కలుగు తున్నదని అన్నారు, ఇందుకోసం సీఎం కేసీఆర్ గారు రాష్ట్రంలో విద్య వైద్యానికి పెద్ద పీట వేశారని తెలిపారు. విద్య ఆవశ్యకతను గుర్తించిన సీఎం కేసీఆర్ గారు రాష్ట్రంలో 1000కి పైగా గురుకు లాలను ఏర్పాటు చేశారని, కార్పొరేటుకు దీటుగా నాణ్యమైన విద్యనంది స్తున్నారని తెలిపారు, విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని, చదువుతోపాటు క్రీడాల లోనూ రాణించాలని సూచించారు, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు, ఓటమిని కూడా స్ఫూర్తిగా తీసుకో వాలని సూచించారు. ప్రభుత్వం కనిపిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని గిరిజన, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించాలని వారు ఆకాంక్షించారు. తెలంగాణలోని గిరిజన విద్యార్థుల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంట కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వ రరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోరం కనకయ్య, రాష్ట్ర ఉన్నత అధికారులు, జిల్లా ఉన్నతాధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

## పూలే స్ఫూర్తితో అద్భుత పాలన

### టీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం,నవంబర్28(కెరటం ప్రతినిధి)**

మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అద్భుతమైన పాలన అందిస్తు న్నారని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా నామ సోమవారం ఇక్కడ ఒక ప్రకటన విడుదల చేశారు. పూలేని స్మరించు కుంటూ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పూలేని ఆదర్శంగా తీసుకుని, తెలం గాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికి తెలంగాణను మాడల్‌గా చేశారని అన్నారు. ఏ పథకం చూసినా బడుగు బలహీన వర్గాల ప్రజలకే ప్రధమ ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. బడుగుల పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, కలెక్టర్లు కావాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారని అన్నారు. పూలే ఆశించిన నవ సమాజ నిర్మాణానికి సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ తెలంగాణను దేశానికే దిక్సూచిగా మార్చారని అన్నారు. సామాజిక రుగ్మ తలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా తెరాస ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. సామాజిక అసమానతలు తొలగిం చేందుకు పూలే అవిశ్రాంతంగా పోరాడిన మహానీ యుడని నామ కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలని, అదే ఆయనకు అర్పించే నివాళి అని నామ పేర్కొన్నారు.

## శ్రీనివాస రావు కుటుంబాన్ని ప్రభుత్వం

# అన్ని విధాలుగా ఆదుకుంటుంది..

- మంత్రి పువ్వాడ ఆదేశాల మేరకు ఎఫ్ఆర్వో శ్రీనివాస రావు కుటుంబానికి రూ.50లక్షల చెక్కు అందజేత
- అందజేసిన మేయర్, సుడా, డీసీసీబీ చైర్మన్లు, అటవీ శాఖ సీసీఎఫ్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల డీఎఫ్వోలు
- శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



**ఖమ్మం, నవంబర్28(కెరటం ప్రతినిధి)**

ఇటీవలే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రబొడు ఘటనలో మృతి చెందిన ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం ఈర్లపుడి గ్రామంకు చెందిన ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ. 50లక్షల పరిహారాన్ని వారి కుటుంబానికి అందజేసిన మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, అటవీశాఖ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) భీమా నాయక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం డీఎఫ్వో సిద్దార్థ విక్రమ్ సింగ్, రంజిత్ నాయక్‌లు అందజేశారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో మంత్రి పువ్వాడ ఆదేశాల మేరకు మేయర్ సుడా చైర్మన్, డీసీసీబీ చైర్మన్ లు, అటవీ శాఖ సీసీఎఫ్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల డీఎఫ్వోలు ఆయా చెక్కును శ్రీనివాసరావు కుటుంబానికి అందజేశారు. శ్రీనివాస రావు భార్య పిల్లలను కలిసి ఓదార్చారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఏం భయపడాల్సిన అవసరం లేదని, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో ప్రభుత్వం నుండి రావాల్సినవన్ని వస్తాయని హామి ఇచ్చారు. శ్రీనివాస రావు మృతి బాధాకరమని, ఇలాంటి ఘటనలు మళ్ళీ జరుగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఅర్ హామి మేరకు స్ధానిక మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో ముఖ్యమంత్రి కేసీఅర్ ప్రకటించిన విధంగా నేడు రూ. 50లక్షలు ఇవ్వడం జరిగిందని, త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, ఇతర అన్ని హామీలను సకాలంలో అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీనివాస రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ శ్రీనివాస్ రావు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మలోత్ గౌరి, తహాసిల్దార్ నర్సింహారావు, ఎఫ్ఆర్వో రాధిక, మంత్రి పిఏ రవికిరణ్, నాయకులు మందడపు నర్సింహారావు, కుర్రా భాస్కర్‌రావు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, మందడపు సుధాకరర్ తదితరులు ఉన్నారు.



## స్టడీ ప్యాడ్స్ పంపిణీ

**ఖమ్మం, నవంబర్28(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం నగరంలో తెలంగాణా ఏజెన్సీ పైన ఉన్న గ్లోబల్ ఇనిస్టిట్యూట్‌లోని నిరుద్యోగ పేద విద్యార్థులకు స్టడీ ప్యాడ్స్‌ను "పే బ్యాక్ టు సొసైటీ" తరపున దాతలు కాల్వ దేవదాస్, జమ్మి జైపాల్, దొడ్డా పుల్లయ్య, జంగం సుదీర్, జంగం బాబ్జిప్రసాద్ వారి ఆర్థిక సహాయంతో ముఖ్య అతిది జమ్మి జైపాల్, స్థాపకులు జంగం లక్ష్మణ్ రావు, చిలకబత్తిన కనకయ్య ద్వారా యువతకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు నిమ్మ తోట రవీందర్, జి.సాయిబాబు, వరికూటి మోహన్, ఆస్పిరెంట్స్ మురళి, సృజన, సాకేత్, మౌనిక, సాయిశ్రీ, సుస్మిత, వనిత లు పాల్గొని సుమారుగా 30 మంది యువతకు స్టడీ ప్యాడ్స్ మెటీరియల్ పంపిణీ చేశారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

# టీఎన్జీవోస్ నాయకులు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నూతనంగా నిర్మాణం లో ఉన్న సమీకృత కలెక్టర్ కార్యాలయం లో అండ్ యూనియన్ ఆఫీస్ కు స్థలం కేటాయింపు, మరియు కొణిజర్ల సర్వేయర్ గా పనిచేసి అనారోగ్యం తో చనిపోయిన అంజనరావు భార్య కు కారుణ్య నియామకం కింద సర్వే డిపార్ట్మెంట్ లో చైన్మెన్ గా నియమించాలని, మరియు సస్పెండ్ ఐన వీఆర్వోలను తిరిగి విధులలో తీసువాలని కోరగా తక్షణమే ఏ .డి .సర్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కి మరియు అడిషనల్ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ కి లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చారు. నూతన కలెక్టరేట్ లో టీఎన్జీవో, టీజీవో రెవిన్యూ అసోసియేషన్లకు స్థలం కేటాయింపు కొరకు అడిషనల్ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ కి ఆదేశాలు ఇచ్చారు. తమ వినతుల పట్ల సానుకూలంగా స్పందించి, ఉద్యోగుల పట్ల తనకున్న ఔదార్యం ,ప్రేమాభిమానాలు చాటుతున్న జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ కి, ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన టీ ఎన్ జీ ఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్. ఈ కార్యక్రమం లో ఖమ్మం టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా, కల్లూరు యూనిట్ సెక్రటరీ సవర్జన పాల్, మెడికల్ ఫోరము అధ్యక్షులు పిరంగి శ్రీనివాస్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీనివాసరావు కుటుంబానికి రూ.50 లక్షల చెక్కు అందజేత

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ఇటీవలే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రబొడు ఘటనలో మృతి చెందిన ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం ఈర్లపుడి గ్రామంకు చెందిన ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.50 లక్షల పరిహారాన్ని వారి కుటుంబానికి అందజేసిన మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, అటవీశాఖ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) భీమా నాయక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం డిఎఫ్‌వో సిద్దార్థ విక్రమ్ సింగ్, రంజిత్ నాయక్ లు అందజేశారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో మంత్రి పువ్వాడ ఆదేశాల మేరకు మేయర్ సుడా చైర్మన్, డీసీసీబీ చైర్మన్ లు, అటవీ శాఖ సీసీఎఫ్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల డిఎఫ్‌వో లు ఆయా చెక్కును శ్రీనివాసరావు కుటుంబానికి అందజేశారు. శ్రీనివాస రావు భార్య పిల్లలను కలిసి ఓదార్చారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఏం భయపడాల్సిన అవసరం లేదని, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో ప్రభుత్వం నుండి రావాల్సినవన్ని వస్తాయని హామి ఇచ్చారు. శ్రీనివాస రావు మృతి బాధాకరమని, ఇలాంటి ఘటనలు మళ్ళీ జరుగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హామి మేరకు స్థానిక మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా నేడు రూ.50లక్షలు ఇవ్వడం జరిగిందని, త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, ఇతర అన్ని హామీలను సకాలంలో అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం శ్రీనివాస రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ శ్రీనివాస్ రావు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మలోత్ గౌరి, తహసిల్దార్ నర్సింహారావు, ఎఫ్ఆర్వో రాధిక, మంత్రి పీఏ సీహెచ్ రవికిరణ్, నాయకులు మందడపు నర్సింహారావు, కుర్రా భాస్కర్ రావు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, మందడపు సుధాకరర్ ఉన్నారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే



## నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం నగరంలో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాలకు విద్య నేర్పడం, సంఘ సంస్కరణ, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు అయన ఎంతో కృషి చేసారని అన్నారు.1873 సెప్టెంబరు 24న పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ స్పీకర్స్ ఆఫ్ ట్రూత్) అనే సంస్థ ను ఏర్పాటు చేశారని తెలిపారు.సామాజిక సంస్కరణ ఉద్యమంలో మహాత్మా జ్యోతిబాపూలే భారత దేశంలోనే మొట్టమొదటి వ్యక్తిగా అని కొనియాడారు. సావిత్రిబాయి పులే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఈ దంపతులు భారత దేశంలో బలహీన వర్గాల విద్యకు, మహిళ విద్యకుమార్గదర్శకులు అని అన్నారు.పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూనాలో ప్రారంభించారని ఆయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని అన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని గుర్తు చేశారు.

# ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో వన సమారాధన



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

స్థానిక ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో కొల్లి వారి మామిడి తోటలో వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా విద్యార్థుల మధ్య ఐక్యత స్నేహ సంబంధాలు పెంపొందించే దానికోసం భారత దేశంలో కుల మతాల మధ్య విభేదాలు లేకుండా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలతో నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ప్రిన్సిపాల్ కృష్ణారావు ఎన్ఎస్ పిఓ లింగారావు మజీద్ నాగలక్ష్మి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# లుంపి స్కిన్ వ్యాధి నియంత్రణ టీకాలు వందశాతం పూర్తి చేయాలి

## కలెక్టర్ వీపీ గౌతమ్



ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

లుంపి స్కిన్ వ్యాధి నియంత్రణ టీకాలు వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో పశు సంవర్ధక శాఖతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పశువులకు టీకాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 3 లుంపి స్కిన్ వ్యాధి పాజిటివ్ కేసులు వచ్చినట్లు, వాటికి చికిత్స అందించినట్లు, మరణాలు సంభవించలేదని ఆయన తెలిపారు. జిల్లాలో 90 వేల ఆవులు (వైట్ ఆనిమల్స్) ఉండగా, 81 వేలకు (92 శాతం), 2,32,000 గేదెలు (బ్లాక్ ఆనిమల్స్) ఉండగా 25322 లకు (10శాతం) వ్యాక్సినేషన్ పూర్తయినట్లు తెలిపారు. మిగులు వైట్ ఆనిమల్స్ వ్యాక్సినేషన్ వెంటనే పూర్తి చేసి, ఆ తర్వాత బ్లాక్ ఆనిమల్స్ వ్యాక్సినేషన్ పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పశు వైద్యుల క్షేత్ర అభిప్రాయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పశువుల రవాణా ఆంక్షలు తొలగినందున దళితబంధు డెయిరీ యూనిట్ల సేకరణ చేపట్టాలన్నారు. సేకరణకు 5 నుండి 6 టీములు ఏర్పాటుచేయాలన్నారు. వచ్చే నెల 15 నాటికి యూనిట్ల సేకరణ పూర్తి చేయాలన్నారు. దూర ప్రాంతాల నుండి తెచ్చిన పశువులను పశు వైద్యాధికారులు రెగ్యులర్ గా పర్యవేక్షణ చేయాలన్నారు. యూనిట్లను పొందిన గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పశువుల సంరక్షణపై అవగాహన లేని లబ్దిదారులకు మేత, పాలు పితకడం, సంరక్షణ పై అవగాహన కల్పించాలన్నారు. దళితబంధు పథక పైలట్ ప్రాజెక్టుగా ఉన్న చింతకాని మండలానికి ఎక్కువ మంది పశు వైద్యులను ఉపనియామకం పై నియమించాలన్నారు. సేకరణ, సేకరణ తదుపరి సంరక్షణలో వారు పాలుపంచుకోవాలన్నారు. మిగులు గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. గొర్రెల యూనిట్లకు షెడ్లు ఖచ్చితంగా ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ని గొర్రెలు సేకరించింది, ఎన్ని పిల్లలు పుట్టింది, రవాణా, తెచ్చిన తర్వాత ఎన్ని చనిపోయింది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూసుమంచి కి చెందిన రైతు మామిడి వెంకటేశ్వర్లు రూ. 30 వేలు విలువ చేసే 3 కిలోల మేథాలిన్ బ్లూ (క్యాటిల్ లైఫ్ సేవ్ డ్రగ్) కలెక్టర్ కు అందించగా, కలెక్టర్ రైతును అభినందించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. వేణు మనోహర్, సహాయ సంచాలకులు డా. భాను, డా. అరుణ, డా. రమణి, పశు వైద్యులు డా. రాజు, డా. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గొత్తి కోయల బహిష్కరణ సరైంది కాదు



**భద్రాచలం, కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో గ్రామసభ నిర్వహించి బెండలంపాడు పంచాయితీ ఎర్రబోడు 40కుటుంబాలను ఆదివాసీలను రాజ్యాంగ హక్కుల కు లోబడి నివసిస్తున్న భారత దేశ పౌరులను, గ్రామ బహిష్కరించిన తీర్మానం దారుణం గ్రామ బహిష్కరణ తీర్మానం చేసిన గ్రామ సభ అధ్యక్షులు భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26వ తేదీన ఈ యొక్క సంఘటన జరగడం చాలా బాధాకరం భారత రాజ్యాంగానికి లోబడి ఉండాల్సిన గ్రామ సభ అధ్యక్షులు ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యతగల గ్రామ సభ అధ్యక్షులు మానవతా విలువలు మరిచి గ్రామసభ తీర్మానం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న మానవ హక్కుల సంఘాలు ఆదివాసి సంఘాలు ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయడం జరిగినది భారత దేశంలోనే గ్రామ బహిష్కరణ తీర్మానం రాజ్యాంగ విరుద్ధమని ఈ సందర్భంగా తెలియజేసి గ్రామ బహిష్కరణ తీర్మానంలో పాల్గొన్న తీర్మానానికి ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసి గ్రామాలను కాపాడవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర గోద్వాన సంక్షేమ పరిషత్ పాయం సత్యనారాయణ అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్, అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్, ఆదివాసి సేన జిల్లా అధ్యక్షులు ఎలక రామకృష్ణ, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు, కురం కృష్ణ, ఆదివాసీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ఏజెంట్లను రక్షించుకునే బాధ్యత ప్రభుత్వానిదే..!

**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచలం ఎల్ఐసి ఆఫీస్ ముందు ధర్నా మరియు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి యు.హరవింద బాబు అధ్యక్షతన జరిగిన ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎల్ఐసి ఏఓఐ సౌత్ సెంట్రల్ జోన్ ట్రెజరర్ జీవీ వి ఎస్.ఆర్.కే చారి పాల్గొని మాట్లాడుతూ ఎల్ఐసి షేర్ల విలువ పడిపోతున్న సందర్భంలో ఎల్ఐసి ఇతర కంపెనీల షేర్లను కొనుగోలు చేస్తున్నందున ఎల్ఐసి గరిష్ట షేర్లను కొనండి, ఏజెంట్లందరికీ సంక్షేమ నిధి, మెడికల్ మరియు సిపిఎఫ్ ప్రారంభించండి, క్లబ్ సభ్యులకు మరియు సి.ఎల్.ఐ.ఎ ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ ఏజెంట్లను రక్షించండి, భీమా రంగంలో అన్ని లావాదేవీలపై జిఎస్టిని నివారించండి గ్రూప్ ఇన్సూరెన్స్ పరిమితిని పెంచండి, మరియు ప్రీమియం తగ్గించండి. ఈ యొక్క డిమాండ్లన్నీ కూడా కేంద్ర ప్రభుత్వము తక్షణమే అమలు చేయాలని, ఎల్ఐసి ని రక్షించాలని ఏజెన్సీ వ్యవస్థను పటిష్టం చేయాలని మొదలైనవి అమలు చేసే వరకు మా యొక్క పోరాటం కొనసాగుతుంది, ఎల్ఐసి కి



పిల్లర్స్ అయినటువంటి ఏజెంట్లను రక్షించుకునే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి ఈ యొక్క కార్యక్రమానికి ఎల్ఐసి ఏవోయి గౌరవ అధ్యక్షులు బండారు శరత్ బాబు బ్రాంచ్ కార్యదర్శి సోయం జోగారావు ట్రెజరర్ సుధాకర్ రెడ్డి బాల నరసింహులు వెంకటేశ్వర్లు శేషు కుమార్ శాంతమూర్తి సుబ్బారావు సురేష్ సుధారాణి నళిని లీలావతి ప్రభాకర్ రావు రైతు రాము సిహెచ్ సుబ్బారావు జానీఅర్జున్ పాల్గొనడం జరిగింది.

# టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా డి. రవికుమార్



**భద్రాచలం కెరటం న్యూస్**

ఆదివారం జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలు హైదరాబాద్ నగరంలోని ఆర్టీసీ కళభవన్ లో విజయవంతంగా జరిగాయి. ఈ సభలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. భద్రాచలం పట్టణానికి చెందిన విజన్ తెలంగాణ జిల్లా బ్యూరో డి. రవికుమార్ ని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఈ మహాసభలో ఎన్నుకోవడం జరిగింది.డి. రవికుమార్ గత పది సంవత్సరాలుగా పత్రిక రంగంలో పనిచేస్తూ బీసీఎం ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ తన తోటి పత్రిక విలేకరులకు ఏదైనా ఆపద సంభవించిన వెంటనే తన పరిధిలో సమస్య పరిష్కారానికి కృషి చేసేవారు. అంతేకాకుండా తోటి పత్రిక మిత్రులు అనారోగ్యం పాలైన వారికి సకాలంలో వైద్య సేవలతో పాటు ఆర్థికంగా కూడా తోడ్పడు అందించి అందరి మన్నలను పొందుతున్నారు. వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లల ఉచిత విద్య కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా బీసీఎం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక అవటం తన పనితీరుకు నిదర్శనం. టిడబ్ల్యూ జె ఎఫ్ యూనియన్ బలోపేతానికి మొదట్నుంచి తీవ్రంగా కృషి చేస్తూ , జర్నలిస్టుల సమస్యలను తనదైన శైలిలో పరిష్కార మార్గం చూపిస్తున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు . రవికుమార్ ఎన్నిక పట్ల టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యులు, భద్రాచలం తోటి పత్రిక విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ టి యు డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ లో నన్ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు కృషిచేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్రీ అనిల్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూరిబాబు, వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధానకార్యదర్శి బసవపున్నయ్యలకుధన్యవాదాలు తెలిపారు.

# ముక్కోటి ఏర్పాట్ల పై ఆర్డీవో సమిక్ష

**భద్రాచలం, కెరటం న్యూస్**

భద్రాచలం లో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు 23ను పురస్కరించుకొని జనవరి 1-1-2023 తెప్పోత్సవం తేదీ 2-1-2023 జరిగే ముక్కోటి వైకుంఠ ద్వారదర్శనం ఏర్పాట్ల పై సబ్-కలెక్టర్ వారి కార్యాలయం, భద్రాచలంలో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం శ్రీమతి ఆర్. రాత్నకల్యాని, రెవెన్యూ డివిజనల్ అధికారి, భద్రాచలం వారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీయుత అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ), భద్రాద్రి కొత్తగూడెం వారు ముఖ్య అధికారిగా మరియు ఇతర డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# బడుగుల ఆశాజ్యోతి పూలే



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సమాజాన్ని సంస్కరించడానికి, సామాజిక న్యాయం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి అద్భుతమైందని రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఖమ్మంలోని ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ ఆనాటి సమాజంలో బడుగు, బలహీన వర్గాల వారు, ముఖ్యంగా మహిళలు పడుతున్న కష్టాలను చూసి, ఆయన చలించిపోయారన్నారు. వివక్షత లేని, నవ సమాజం కోసం పరితపించి, శ్రమించారని అన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల చదువు కోసం ప్రత్యేకించి, పాఠశాలలను స్థాపించి, అందులో స్వయంగా తాను, తన భార్య ఉపాధ్యాయులుగా మారి, పాఠాలు బోధించి, స్త్రీ విద్యను ప్రోత్సహించారని అన్నారు. స్త్రీలకు ఆత్మ స్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడని అన్నారు. సామాజిక సమతను సాధించడం కోసం అస్పృశ్యతకు విరుద్ధంగా పోరాటం చేసిన మహానుభావుడని కొనియాడారు. విశాల మానవ ధర్మానికి సంబంధించిన అవగాహన కల్పించడం కోసం ప్రయత్నం చేశారన్నారు. భర్త చనిపోయిన స్త్రీలకు శిరోముండనం చేసే పద్ధతిని తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. సామాజిక అణచివేతను ధైర్యంగా ఎదుర్కొని , బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. అంతేకాకుండా వితంతు మహిళలు, అనాథ శిశువుల కోసం సేవా సదనాలు స్థాపించారని, 'దీనబంధు' వార పత్రికను స్థాపించి. సామాజిక సేవ చేశారని నల్లమల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్లపాటి బాబూరావు, టీఆర్ఎస్ కార్మిక సంఘం నాయకులు కాసాని నాగేశ్వరరావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు. పాల్వంచ రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

# నాకు రాజకీయ బిక్ష పెట్టింది ఎన్టీఆర్

## మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, నవంబర్ 28, కెరటం న్యూస్**

40 ఏళ్ల నా రాజకీయ జీవితంలో రాజకీయ బిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దిగంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని మండ్రాజుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తుమ్మల ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి శ్రేణులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీ రామారావు ఇచ్చిన రాజకీయ అవకాశాలే ఇన్నాళ్లు నేను రైతాంగానికి పేద ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కలిగిందన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల హయాంలో అనేక మంత్రి పదవులు చేసి ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మీ అందరి ఆదరాభిమానాలు పొందగలుగుతున్నాను. రానున్న కాలంలో రైతులు ప్రజలు మద్దతిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతానన్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో రాజకీయాలకతీతంగా తుమ్మల గెలుపు కోసం తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ మండల నాయకత్వం ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం వివిధ గ్రామాలలో అనారోగ్యంతో మృతి చెందిన, బాధపడుతున్న పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కార్యదర్శి నల్లమాసు మల్లయ్య, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, నాయకులు కుక్కల ఆనందరావు, నూక హనుమంతరావు, సారంగుల వీరబాబు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి, నల్లమల వెంకటేశ్వరరావు, సూరపనేని రామకృష్ణ, వెన్నుపూసల సీతారాములు, కడియాల శ్రీనివాసరావు, శాఖమూరి రమేష్, నర్రాపూర్ణ, జూకూరి గోపాలరావు, ముత్తినేని వీరయ్య, ఎనికి జానకిరామయ్య, కొమ్మూరి నరేష్, కడియాల నరేష్ పాల్గొన్నారు.